క్లుప్తంగా

గురుకుల పాఠశాల తనిఖీ



దేవరకద్ర: మండలంలోని చౌదర్‌పల్లి సమీపంలోని స్విట్స్ కళాశాల వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలను శనివారం తహసీల్దార్ కృష్ణయ్య తనిఖీ చేశారు. వంట గదిని, వండిన భోజనాలను ఆయన పరిశీలించారు. బాత్‌రూమ్‌లను పరిశీలించి నీట్‌గా ఉంచాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఆలయాభివృద్ధికి శ్రీకారం



జడ్చర్ల: మండలంలోని కోడుపర్తిలో గల శ్రీ వీరాంజనేయస్వామి ఆలయాభివృద్ధికి గ్రామస్తులు శ్రీకారం చుట్టారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి శనివారం గ్రామ పెద్దలు సమావేశం నిర్వహించారు. గంగాపూర్‌కి చెందిన టంకశాల శ్రీనివాసులు రూ.1.51లక్షలు ఆలయ అభివృద్ధికి విరాళంగా ప్రకటించారు. మరో దాత భాస్కర్ పంచలోహ పూజా సామగ్రిని అందజేశారు. మాజీ వైస్‌ఎంపీపీ గోవర్దన్‌రెడ్డి, మాజీసర్పంచ్ అనంతరెడ్డి, కమిటీ సభ్యులు రవి, గౌరీశంకర్, శివారెడ్డి పాల్గొన్నారు.

మహాగర్జనను విజయవంతం చేద్దాం

హన్వాడ: జనవరి 19న హైదరాబాద్‌లో జరిగే మాదిగ మహాగర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీలను ఏబీసీడీలు విభజించాలని డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో చేయనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల దండోరా నాయకులు హరీష్, జంగయాదయ్య, బొట్కు యాదయ్య, కొములయ్య, బీమ్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఉద్యోగుల సమావేశం

జడ్చర్ల టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ కళాభవన్‌లో శనివారం మండల మాదిగ ఉద్యోగులు సమావేశం అయ్యారు. ఆరేళ్లుగా మాదిగ ఉద్యోగుల సంఘం సక్రమంగా కొనసాగటం లేదని, నూతన కార్యవర్గం ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని సమావేశంలో నిర్ణయించారు. ఈనెల 22న సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. సమావేశానికి మాదిగ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఉద్యోగులు మోహన్‌రాజ్, నర్సింహులు, బాల్‌రాజ్, కృష్ణ, శివకుమార్, ఈశ్వరయ్య కోరారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

అడ్డాకుల: మూసాపేట మండలం తాళ్లగడ్డకి చెందిన రమేష్ కుమారుడు భాను ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శనివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితుడిని పరామర్శించారు. మాజీ ఉపసర్పంచ్ అనిల్‌రెడ్డి, శివరాములు ఉన్నారు.

■ మండలంలోని రాచాలకి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎస్.రవీందర్‌రెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం కోలుకుంటుండగా బాధితుడిని శనివారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఎం.జితేందర్‌రెడ్డి, జయన్నగౌడ్, శ్రీరాములు, యుగేంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

విద్యారంగాన్ని రక్షించుకోవాలి

జడ్చర్ల టౌన్: రాజ్యాంగ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాలని ప్రముఖ విశ్లేషకులు మిరియాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా 6వ మహాసభలు శనివారం జరిగాయి. జిల్లా మహాసభలో భాగంగా 75ఏళ్ల భారత రాజ్యాంగం విద్య ఎదుర్కొంటున్న సవాళ్లు అన్న అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడారు. సీనియర్ నాయకులు సాయన్న అఖిలభారత సంఘం ఎస్‌టీఎఫ్‌ఐ జెండాను ఆవిష్కరించారు. కృష్ణయ్య టీఎస్‌యూటీఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు. మహాసభలకు జిల్లాఅధ్యక్షుడు వెంకటేశ్ అధ్యక్షత వహించగా అతిథులుగా జెడ్పీ మాజీ వెస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య, రాష్ట్ర సంగీతనాటక అకాడమీ మాజీ చైర్మన్ బి.శివకుమార్ హాజరయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

రైలు నుంచి పడి వ్యక్తికి తీవ్రగాయాలు

దేవరకద్ర: దేవరకద్ర సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి(45) శనివారం ప్రమాదవశాత్తూ రైలునుంచి పడి తీవ్రంగా గాయపడినట్లు రైల్వే ఎస్‌ఐ అక్బర్ తెలిపారు. తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారకస్థితిలో ఉన్న ఆవ్యక్తిని హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఇతనికి సంబంధించిన వారు ఉంటే రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు పౌష్టికాహారం

● ఎస్పీ డి.జానకి



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్పీ జానకి

సాక్షి నెట్‌వర్క్: కొత్త మెనూతో విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని ఎస్పీ డి.జానకి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని భగీరథ కాలనీలో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, బాలికల జూనియర్ కళాశాల–3లో కొత్తమెనూను శనివారం ఎస్పీ ప్రారంభించారు. అంతకుముందు హాస్టల్ పరిసర ప్రాంతాలు పరిశీలించారు. కిచెన్, స్టోర్‌రూం, డైనింగ్ హాల్, తాగునీరు ట్యాంకులను పరిశీలించి పరిశుభ్రంగా ఉన్నాయా.. లేదా అని తనిఖీలు చేశారు. ఆనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆహార మెనూను ఆరోగ్యకరమైన, పౌష్టికవిలువలతో రూపొందించారన్నారు. ప్రత్యేకంగా పండ్లు, కూరగాయలు, గింజలు మెనూలో చేర్చినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ సురేఖ, సూపర్‌వైజర్, భారతి పాల్గొన్నారు.

■ మూసాపేట మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో కామన్ డైట్ మెనూ తహసీల్దార్ రాజు ప్రారంభించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. గిర్దావర్ రవికుమార్, వార్డెన్ ఆనంద్, ఉన్నారు.

■ మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గురుకుల, ఆనందనిలయంతో పాటు గిరిజన, ఎస్సీ హాస్టళ్లను తహసీల్దార్ తిరుపతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఎంఈఓ రాజునాయక్, ఎక్సైజ్ జిల్లా అధికారి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

■ జడ్చర్ల మండలంలోని చిట్టిబోయిన్‌పల్లి సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులతో కలసి గ్రేహౌండ్స్ ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ భోజనం చేశారు. తహసీల్దార్ బ్రహ్మంగౌడ్ పాల్గొన్నారు. మండలంలోని నాగసాల వద్ద ఉన్న మైనార్టీ బాలుర గురుకులంలో డైట్ మెనూను అదనపు కలెక్టర్ మోహన్‌రావు ప్రారంభించారు.

■ మహబూబ్‌నగర్‌లోని బీకేరెడ్డి కాలనీ లోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (టీజీఎంఆర్‌ఈఐఎస్–3)కి చెందిన స్కూళ్లలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ కొత్త డైట్ మెనూ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కోఆప్షన్ సభ్యుడు అర్షద్ అలీ, ప్రశాంత్, అంజాద్, పురుషోత్తం, డీటీ సునీల్, హెచ్‌ఎం రమేష్, వార్డెన్ జమీర్ పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్‌లోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో కామన్ డైట్ మెనూను సివిల్‌సప్లై డీటీ ఆదిత్యగౌడ్ ప్రారంభించారు. వన్‌టౌన్ సీఐ రషీద్, సంక్షేమ అధికారి స్వప్నప్రియ పాల్గొన్నారు.

■ నవాబుపేట మండలంలోని యన్మన్‌గండ్ల హాస్టల్‌లో జిల్లాఆడిట్ అధికారి రమేష్, బాలికల హాస్టల్‌లో ఎంపీడీఓ జయరాంనాయక్, మండల కేంద్రంలోని కేజీబీవీలో తహసీల్దార్ శ్రీనివాస్‌లు డైట్ మెనూను ప్రారంభించారు.

■ చిన్నచింతకుంట మండలంలో ఎస్సీ హాస్టల్‌లో తహసీల్దార్ ఎల్లన్న, ఎస్‌ఐ శేఖర్ నూతన డైట్ మెనూ పత్రికను ఆవిష్కరించారు. వార్డెన్ నవీన్, మండల మాజీ కోఆప్షన్ మెంబర్ మహిమూద్, నాయకులు గుండన్న, కృపాకర్ పాల్గొన్నారు.

■ గండేడ్‌లోని బీసీ హాస్టల్, సల్కర్‌పేట్ మినీ గురుకులంలో కొత్త డైట్ మెనూను ఎంపీడీఓ దేవన్న, కాంగ్రెస్ నాయకుడు జితేందర్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంఈఓ జనార్దన్, వార్డెన్ కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



జడ్చర్ల చిట్టిబోయిన్‌పల్లి గురుకులంలో భోజనం చేస్తున్న గ్రేహౌండ్స్ ఎస్పీ విక్రాంత్‌కుమార్



జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో..



బీకేరెడ్డికాలనీలోని పాఠశాలలో డైట్ పట్టికను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్

మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం

భూత్పూర్: విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం అమిస్తాపూర్‌లో జ్యోతిబాఫూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన కామన్ డైట్ ప్లాన్, కాస్మోటిక్ చార్జీల పెంపుదల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్లానింగ్ కమిషనర్ జాయింట్ సెక్రటరీ శివలింగయ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాలలను బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. ఆర్సీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రహమాన్, ప్రిన్సిపాల్ సుగుణ శ్రీ, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌గౌడ్, విజయ్‌గౌడ్, శ్రీను, పవన్‌కుమార్, నర్సింహులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

■ పట్టణంలోని కేజీవీబీ బాలికల పాఠశాలల్లో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బియ్యం సరఫరా, కూరగాయలు, వంట సామగ్రి, మంచినీటి తదితర అంశాలపై ఆరాతీశారు. కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నారాయణగౌడ్, మహ్మద్‌సాదిక్, సత్యనారాయణ ఉన్నారు.

■ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మండలంలోని పోతులమడుగు, హస్నాపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పోతులమడుగు వేణుగోపాలస్వామి ఆలయ కమిటీని ఎమ్మెల్యే సన్మానించారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చిన్నచింతకుంట: పేదల సంక్షమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దమగ్నాపూరంలో ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తహసీల్దార్ ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, కురుమూర్తిస్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మహిమూద్, వట్టెం శివ, భాస్కరాచారి, బాల్‌రాజు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి అభినందనలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ గెజిటెడ్ అధికారుల జిల్లా నూతన కమిటీ సభ్యులు శనివారం కలెక్టర్ విజయేందిర బోయిని ఆమె చాంబర్‌లో కలిశారు. నూతన కార్యవర్గానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆమె సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఎన్నికల అధికారి సహదేవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మాచర్ల రామకృష్ణగౌడ్, టీజీఓ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్‌ముదిరాజ్, జిల్లా కార్యదర్శి వరప్రసాద్, కోశాధికారి టైటస్ పాల్ ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

అడ్డాకుల: మండల కేంద్రంలో శనివారం మద్దూరి సత్యనారాయణరెడ్డి స్మారకార్థం ఏర్పాటుచేసిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. సత్యనారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని కోరారు. టోర్నమెంట్ నిర్వాహకుడు మద్దూరి చంద్రమోహన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, భీంరెడ్డి, శ్రీరాములు, నాగరాజు, వెంకటేష్, సంజీవరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మహేందర్ ఉన్నారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

నవాబుపేట: ముసుగులు ధరించిన దొంగలు పట్టపగలే ఇంట్లో చొరబడి చోరీకి పాల్పడిన సంఘటన మండలంలో కొల్లూర్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. కొల్లూర్‌కి చెందిన నాయిని యాదమ్మ అనే మహిళ భర్త, కుమారుడు శనివారం పొలానికి వెళ్లారు. ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంది. దీంతో ముసుగు ధరించిన ముగ్గురు దొంగలు ఇంట్లో చొరబడి ఆమెను గాయపరిచారు. బీరువాను ధ్వంసం చేసి రూ.85వేల నగదును చోరీ చేశారు. ఈసంఘటనపై బాధితురాలి కుమారుడు నాయిని జగదీశ్వర్‌రెడ్డి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విక్రమ తెలిపారు. ముసుగులు ధరించిన వ్యక్తులు పట్టపగలే చోరీ చేయటం మండలంలో సంచలనం రేపింది.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

జడ్చర్ల: కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతు హీరియానాయక్‌ను అక్రమంగా అరెస్ట్‌చేసి చేతికి బేడీలు వేసిన ఘటనను నిరసిస్తూ భారతీయ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్‌గౌడ్, కిసాన్ మోర్చ రాష్ట్రఉపాధ్యక్షుడు బాలకృష్ణ, నవీన్, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, నరేష్ పాల్గొన్నారు.

నమూనాల సేకరణ

భూత్పూర్: మహబూబ్‌నగర్, భూత్పూర్ మండలాల్లోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో శనివారం ఎరువుల నమూనాలను సేకరించినట్లు భూత్పూర్ మండల వ్యవసాయాధికారి మురళీధర్ తెలిపారు. రెండు టీంలుగా ఏర్పడి నమూనాలను సేకరించారు. వీటిని డైరెక్టర్ సెంట్రల్ ఫర్టిలైజర్ క్వాలిటీ కంట్రోల్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫరీదాబాదాకు పంపించామన్నారు. మహబూబ్‌నగర్ అర్బన్ ఏఓ శ్రీనివాస్, టెక్నికల్ ఏఓ చంద్రిక, మూసాపేట ఏఓ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంఈఓ విద్యా బోధన

రాజాపూర్: మండలంలోని కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో ఆ పాఠశాలలో ఎంఈఓ సుధాకర్ విద్యార్థినులకు శనివారం విద్యా బోధన చేశారు. నాలుగు రోజులుగా సమ్మె కొనసాగుతుండటంతో ఎంఈఓ పాఠశాలను పర్యవేక్షిస్తూ పాఠాలు చెబుతున్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జడ్చర్ల టౌన్: కక్షిదారులు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జడ్చర్ల అదనపు కోర్టు న్యాయమూర్తి ముద్దసిర్ పిలుపునిచ్చారు. శనివారం జడ్చర్ల అదనపు కోర్టులో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌నుద్దేశించి ఆయన మాట్లాడారు. లోక్‌అదాలత్ ద్వారా 101కేసులు పరిష్కారం కాగా రూ.2.45లక్షలు ఫైన్ల ద్వారా వచ్చాయని బార్ అసోసియేషన్ సభ్యుడు జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాలిక్‌షాకీర్, ఇఫ్తెకార్, యాదిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాములు, పాండు, రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి



జడ్చర్లలో దత్త విగ్రహంవద్ద పూజలు చేస్తున్న భక్తులు



సామూహిక దత్త హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

స్టేషన్ మహబూబ్‌నగర్: స్థానిక శ్రీనగరేశ్వర దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్త జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో రెండో రోజు శనివారం విశేష పంచామృతాభిషేకం, సామూహిక దత్త హోమాలు చేశారు. పురవీధుల గుండా పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పొన్నూరు లక్ష్మీనారాయణ, నవీన్‌కుమార్, గంగాపురం పవన్‌కుమార్‌శర్మ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: దత్త జయంతి పురస్కరించుకుని పట్టణంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న దత్త మందిరంలో పంచామృతాభిషేకాలు చేసి స్వామిని అలంకరించి పూజలుచేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలోఉన్న దత్త విగ్రహంవద్ద పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు చేశారు.

మహిళా సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 230మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అంతకుముందు ప్రేమ్‌నగర్‌లో అయ్యప్ప భక్తులకు నిత్యాన్నదానం చేసేందుకు షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తాగునీటి కోసం బోరు డ్రిల్ చేయించారు. పాతతోట లోని ఆలయంవద్ద పోచమ్మతల్లి, బొడ్రాయి ప్రాణ ప్రతిష్ఠలతో పాటు బోనాల ఊరేగింపు, పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, ముడా చైర్మన్ కె.లక్ష్మణ్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాద్రీ, బుద్దారం సుధాకర్‌రెడ్డి, చిన్నా, బాలకృష్ణ, రఘు పాల్గొన్నారు.

సైన్స్ ప్రదర్శనలో మౌంట్‌బాసిల్ విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని రెండు రోజుల పాటు నిర్వహించిన సైన్స్ ప్రదర్శనల్లో మౌంట్‌బాసిల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కబనర్చారు. పోటీల్లో మొత్తం 148కిపైగా ప్రదర్శనలకు పైగా పోటీ పడగా పాఠశాల విద్యార్థులు పలువురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. సీనియర్ లెవల్‌లో ప్రాజెక్టులో రామ్‌చరణ్, సాయిచంద్రలు, సెమినార్‌లలో హన్సికలు, జూనియర్ స్థాయిలో ప్రాజెక్టులలో కీర్తి, రిషికేష్ ఎంపికయ్యారు. ఈమేరకు ఎంపికైన వారిని ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి మెమెంటోతో సన్మానించారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం చంద్రకళా వెంకటయ్య, పూజితామోహన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, సుశాంత్‌కృష్ణ అభినందించారు.



మౌంట్‌బాసిల్ పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసులు

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న చిన్నచిన్నయ్య

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమకేసులు పెడుతున్నారని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం హన్వాడ మండలం పెద్దదర్పలి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిన్నచిన్నయ్య మాజీ మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పెద్దదర్పలి మాజీ సర్పంచ్ వెంకన్న, పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదయ్య, నాయకులు తేజా, రవి, కురుమూర్తి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అవేజ్ అహ్మద్

స్టేషన్ మహబూబ్‌నగర్: యువజన కాంగ్రెస్ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు అవేజ్ అహ్మద్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం యువజన కాంగ్రెస్ విభాగానికి నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. త్వరలో జరిగే మున్సిపాలిటీ, పంచాయతీ, జెడ్పీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ విభాగం చురుగ్గా పనిచేయాలని కోరారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీకాంత్, ఇంతియాజ్, సంజీవ్, లక్ష్మణ్‌నాయక్, సలావుద్దీన్, సురేష్, శ్రీనివాస్‌యాదవ్, ఆయా అసెంబ్లీ అధ్యక్షులు ఎండి.సల్మాన్ (మహబూబ్‌నగర్), శ్రీకాంత్‌రెడ్డి (జడ్చర్ల), లక్ష్మీకాంత్‌రెడ్డి (దేవరకద్ర), వేణుగౌడ్ (మక్తల్)తో పాటు అసెంబ్లీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అవేజ్ అహ్మద్

నేడు ఎంబీసీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

హాజరుకానున్న ఎంపీ, ఎమ్మెల్యే



క్రిస్మస్ వేడుకల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న రెవరెండ్ వరప్రసాద్ తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: స్థానిక కల్వరి ఎంబీసీ చర్చి ఆవరణలో ఆదివారం సాయంత్రం 6గంటలకు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆచర్చి కమిటీ చైర్మన్, పాస్టర్ రెవరెండ్ వరప్రసాద్ వెల్లడించారు. శనివారం ఎంబీసీ చర్చి సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంబీసీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25న క్రీస్తు జన్మదినాన్ని జరుపుకుంటారని, అంతకు ముందే క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తారని అన్నారు. వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొంటారని తెలిపారు. వేడుకల బ్రోచర్లను ఆవిష్కరించారు. కల్వరి ఎంబీసీ చర్చి వైస్‌చైర్మన్ బీఏ.జేకబ్, సహాయ కార్యదర్శి కేఎస్.ఇమాన్యుయెల్ రాజ్, కోశాధికారి టీఎ.స్టిఫెన్, సహాయ కోశాధికారి ఎ.టైటస్ రాజేందర్, డికాన్స్ బీఏ.విక్టర్, దాసరి సుందర్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

జడ్చర్ల టౌన్: నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరానగర్‌లోని హోసన్న ప్రార్థనమందిరంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు కుటుంబసభ్యులతో కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు. గీతాలు ఆలపించటం, బైబిల్ ధ్యానాలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ సందేశాన్ని ప్రసంగీకులు జి.పి.జాష్వర్ అందించారు. 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విలియంబూత్, కార్యదర్శి ఏలియా, కోశాధికారి ప్రకాష సభ్యులు సామెల్, స్టీవెన్‌రాజ్, పాల్‌చందర్, సువార్త రాజు, రాజారత్నం, రాజ్‌పాల్, రాబర్ట్ పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజ

గండేడ్: మండలంలోని బల్సూర్‌గొండ గ్రామంలో గురుస్వామి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఇంద్రకరణ్‌రెడ్డి ఇంట్లో ఘనంగా పడిపూజ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన పడి పూజ గణపతి, కుమారస్వామి, అయప్పస్వామిల అంగపూజలు చేశారు. వివిధ రకాల రంగు రంగుల పూలతో పదునెట్టాంబడిని అలంకరించారు. అయప్ప నామస్మరణ నడుమ పదునెట్టాంబడిపై మాలధారణ చేసిన ఇంద్రకరణ్‌రెడ్డి పడి వెలిగించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు రాజుగౌడ్, గోపాల్, బాల్‌రాజ్, శ్రీనివాస్, గోపాల్, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని గురుస్వామి శేఖర్‌స్వామి నివాసంలో శనివారం అయ్యప్ప నారికేళ మహా పడిపూజను రఘుపతి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అయ్యప్ప మాలధారుల భజనలు, కీర్తనలు ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

స్టేషన్ మహబూబ్‌నగర్: పాతతోట 45వ వార్డు ఎస్సీకాలనీలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పోతురాజు, అమ్మవారి పాదాలు, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన, హోమాలు చేశారు. మహిళలు బోనాలతో ఊరేగింపుతో వచ్చి పోచమ్మకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

ఇంధనం పొదుపు ప్రతిఒక్కరి బాధ్యత



ఇంధన పొదుపుపై కరపత్రాలు విడుదల చేస్తున్న రెడ్కో సిబ్బంది

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): సహజ వనరు అయిన ఇంధనాన్ని ప్రతిఒక్కరు బాధ్యతగా పొదుపు చేయాలని రెడ్కో జిల్లా మేనేజర్ మనోహన్‌రెడ్డి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌తోపాటు పట్టణంలోని ప్రధాన చౌరస్తాలలో ఇంధన పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధనం పొదుపు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలను పంపిణీ చేశామన్నారు. ఇంధనం దుబారా చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించినట్లు చెప్పారు. ప్రధాన చౌరస్తాలలో ఇంధన పొదుపు సంరక్షణ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశామన్నారు. ఇంధనం అనేది రోజురోజుకూ తరిగిపోతుందని, అలాంటి ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇంధనాన్ని వృథా చేస్తే భవిష్యత్ తరాలు మనను క్షమించవని పేర్కొన్నారు.